ఆంధ్రజ్యోతి
ఆదివారం 30 మార్చి 2025
ANDHRAJYOTHY
7
ఉమ్మడి వరంగల్

రంజాన్ వేళలు
ఇఫ్తార్: 6:35 (ఆదివారం సాయంత్రం)

నేటి నుంచి వసంత నవరాత్రోత్సవాలు


భద్రకాళి అమ్మవారు

- ఏప్రిల్ 6వ తేదీ వరకు వేడుకలు
- భద్రకాళి అమ్మవారికి ప్రతీ రోజు లక్ష పుష్పార్చన
- నేడు ఉగాది వేడుకలు, పంచాంగ శ్రవణం

వరంగల్ కల్చరల్, మార్చి29 (ఆంధ్రజ్యోతి): చారిత్రక ఓరుగల్లు నగరంలో కొలువుదీరి ఉన్న భక్తుల ఆరాధ్యదేవత భద్రకాళి అమ్మవారికి ఆది వారం నుంచి వసంత నవరాత్రోత్సవాలను నిర్వ హిస్తున్నట్లు ఆలయ ఈవో శేష భారతి తెలిపా రు. ఆదివారం ఉదయం 4 గంటలకు ప్రారంభ మయ్యే వసంత రుతువు నవరాత్రోత్సవాల సంద ర్భంగా అమ్మవారికి పూర్ణాభిషేకంతో ఉత్సవం ప్రారంభమవుతుంది. చైత్ర శుద్ధ పాడ్యమి నాటికి బ్రహ్మ తన సృష్టిని పూర్తి చేశారని, ఆ రోజున బ్రహ్మను పూజిస్తే సంవత్సరం మొత్తం శుభప్రదంగా ఉంటుందని శాస్త్రాలు చెబుతున్నా యి. బ్రహ్మ కు ప్రత్యేక దేవాలయాలు లేకపోవడం జగన్మాత అయిన భద్రకాళిదేవియే బ్రహ్మ స్వరూపమణి శాస్త్రాలు చెబుతున్నట్లు ఈవో తెలిపారు. ఉద యం, సాయంత్రం అమ్మవారికి విశేష పూజలు, మంగళ హారతులు, భోగంలు ప్రతీ రోజు రాత్రి 8 గంటలకు ప్రత్యేక హారతి నిర్వహించబడునని తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా ప్రతీ రోజు లక్ష పుష్పార్చన జరుపబడునని, ఈ సేవలో పాల్గొన డానికి భక్తులు దేవాలయ కార్యాలయంలో సంప్ర దించాలని అన్నారు. ఉగాది సందర్భంగా అమ్మ వారి దేవాలయంలో ఉగాది వేడుకలు నిర్వహి స్తామని, సాయం త్రం 6 గంటలకు బ్రహ్మశ్రీ ఐనవోలు రాధాకృష్ణ శర్మచే పంచాంగ శ్రవణ కార్యక్రమం నిర్వహించ బడునని భక్తులు పెద్దసంఖ్యలో అమ్మవారిని దర్శించుకొని కృపకు పాత్రులు కాగలరని అన్నారు.

మత సామరస్యానికి ప్రతీక రంజాన్

- ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయశాఖ మంత్రి కొండా సురేఖ


వరంగల్‌లో ఇఫ్తార్ విందులో మాట్లాడుతున్న మంత్రి సురేఖ


ఇఫ్తార్ విందులో మంత్రి సురేఖకు ఖర్జూర తినిపిస్తున్న కలెక్టర్ సత్యశారద

వరంగల్‌టౌన్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): మతసామరస్యానికి, ఆత్మీయతకి ప్రతీక రంజాన్ పండుగ అని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. వరంగల్ 21వ డివిజన్ ఎల్‌బీ నగర్‌లోని ఏవన్ ఫంక్షన్ హాల్లో రంజాన్ పండుగను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన దావత్ ఏ ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద, మేయర్ గుండు సుధారాణి, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావులు హాజరై కాజీపేట దర్గా పీఠాధిపతి ఖుస్రూపాషా, ఇతర ముస్లిం మత పెద్దలతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ముస్లింలకు పండ్లు తినిపించి ఉపవాస దీక్షలను విరమింపచేసిన అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. ముస్లింల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తోందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతేకాకుండా పలు రంగాల్లో ప్రతిభ చాటిన యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామని ఆమె తెలిపారు. ముస్లింలకు రంజాన్ పండుగ ఎంతో పవిత్రమైందని, నెలపాటు ఉపవాస దీక్షలు చేయడం చెప్పుకోదగ్గ విషయమని ఆమె తెలిపారు. అనంతరం మంత్రి కొండా సురేఖ ముస్లింలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఫుర్ఖాన్, కావటి కవిత, సునీల్ జోషి, పోశాల పద్మ, మరిపల్ల రవి, చింతాకుల అనిల్, టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్, 19వ డివిజన్ అధ్యక్షుడు దాసరి రాజేష్, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రమేష్, డీపీఆర్వో ఆయూబ్ అలీ, ముస్లిం మత పెద్దలు, ప్రజాప్రతినిధులు, ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.

వరిలో వెదజల్లె విధానాన్ని పాటించాలి

• మల్యాల కేవీకే ప్రోగ్రాం కో ఆర్డినేటర్ మాలతి



రైతు సదస్సులో మాట్లాడుతున్న మాలతి

మహబూబాబాద్ అగ్రికల్చర్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): వరిలో వెదజల్లె విధానం పాటించాలని మల్యాల కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎస్.మాలతి రైతులకు సూచించారు. మహబూబాబాద్ మండలంలోని మల్యాల కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, కేవీకే ఆధ్వర్యంలో శనివారం షెడ్యూల్ కులాలు, ఉపకులాలతో రైతు సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాలతి మాట్లాడుతూ మొక్కజొన్నలో జంట సాల్లు పద్ధతి పాటించాలని, మిర్చిలో సమగ్ర సస్యరక్షణ విధానం, పత్తిలో అధిక సాంద్రత పద్ధతిని పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఏడీఏ శ్రీనివాస్‌రావు, మల్యాల శాస్త్రవేత్త ఎన్.కిశోర్‌కుమార్, శాస్త్రవేత్తలు రాంబాబు, క్రాంతికుమార్, హెచ్ఆర్ఎస్ శాస్త్రవేత్త ప్రశాంత్, మహబూబాబాద్ మండల వ్యవసాయాధికారి ఎన్.తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

మొక్కజొన్న రైతులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటాం

» గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కల్యాణ్‌నాయక్



సమావేశంలో మాట్లాడుతున్న గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కల్యాణ్‌నాయక్

వెంకటాపురం, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : వెంకటాపురం, వాజేడు, కన్నాయిగూడెం మండలాల్లో బాండ్ మొక్కజొన్న పంట సాగుచేసి నష్టపోయిన రైతులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఇస్లావత్ కల్యాణ్‌నాయక్ అన్నారు. శనివారం మండలంలోని చిరుతపల్లి గ్రామంలో ఇటీవల ఆత్మహత్యచేసుకున్న మొక్కజొన్న రైతు కుటుంబాలను ఆయన పార్టీ నాయకులతో కలిసి పరామర్శించారు. అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించి కళ్యాణ్‌నాయక్ మాట్లాడారు. 53 రోజులుగా ఆదివాసీ సంఘాలు, రైతులు మొక్కజొన్న పంట నష్టపోయారని పోరాటం చేసినా ప్రభుత్వం పట్టించుకోలేదని, మూడు మండలాల్లో సుమారు 400 మంది రైతులు నకిలీ విత్తనాల వల్ల నష్టపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. నకిలీ విత్తనాలు పంపిణీ చేసిన కంపెనీలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మంత్రి సీతక్క సొంత జిల్లాలో రైతులు ఆత్మహత్య చేసుకుంటే కనీసం వారి కుటుంబాలను ఇప్పటి వరకు పరామర్శించకపోవడం బాధాకరమని అన్నారు. మొక్కజొన్న పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.2లక్షల పరిహారం అందించాలని, మృతి చెందిన రైతు కుటుంబాలకు రూ.50లక్షల చొప్పున అందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆర్గనైజర్లు, సీడ్ ఇస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం, భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ త్రినాథ్, గిరిజన మోర్చా జనరల్ సెక్రటరీ సురేందర్, జిల్లా నాయకురాలు గుగులోత్ స్వరూప, నాయకులు అట్లూరి రఘురాం, బుచ్చయ్య, బొల్లె సునీల్, రామెళ్ల శేఖర్, సంకా హేమసుందర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే ప్రభుత్వ ధ్యేయం

» పంచాయతీరాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

ఏటూరునాగారం రూరల్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : మహిళా సాధికారతే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని పంచాయతీరాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. ములుగు జిల్లా ఏటూరునాగారం ఐటీడీఏలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను మంత్రి శనివారం ప్రారంభించారు. అనంతరం ఐటీడీఏ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మహిళా సంఘాలకు పావలా వడ్డీ చెక్కు అందజేశారు. కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ సుదూరప్రాంతాల్లో నుంచి ఐటీడీఏకు వచ్చేవారికి భోజన ఇబ్బందులు కలగకుండా ఐటీడీఏలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించినట్టు తెలిపారు. అదేవిధంగా మండల కేంద్రంలో చాలా ఏళ్లుగా శిథిలావస్థలో ఉన్న ఐటీడీఏ క్వార్టర్స్‌కు మరమ్మతు పనులను చేపట్టి అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. జిల్లాలో తొమ్మిది కోట్ల మహిళా సంఘాల ఖాతాల్లో వడ్డీ డబ్బును జమ చేశామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాలకు రూ.26వేల కోట్లను అందించేందుకు ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటికే మహిళలు రూ.23వేల కోట్ల వడ్డీలేని రుణాలను పొందారని అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం మహిళా సంఘాలకు రూ.3వేల కోట్ల పావలా వడ్డీ రుణాలు ఇస్తామని చెప్పి మాట తప్పారని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చొరవతో మహిళా సంఘాలు అన్నిటికీ వడ్డీ డబ్బులు చెల్లిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు మొదటగా రుణాలను అందించి ఆ తర్వాత ఆయా సంఘాల ఖాతాల్లో వడ్డీని జమ చేస్తున్నట్టు తెలిపారు. అదేవిధంగా రూ.15కోట్లతో ఐటీడీఏ కొత్త భవనాన్ని నిర్మిస్తున్నట్టు చెప్పారు. కొండాయిలో రూ.16 కోట్లతో బ్రిడ్జి నిర్మాణాన్ని చేపడుతున్నట్టు తెలిపారు. అదేవిధంగా ఏజెన్సీ వాసుల చిరకాల ఆకాంక్ష అయిన బస్సు డిపో ఏర్పాటుకు టెండర్ ప్రక్రియ పూర్తయ్యిందని, నెలరోజుల్లో పనులను చేపడుతున్నామని అన్నారు. పదేళ్లపాటు ఎలాంటి పనులు చేపట్టని గత ప్రభుత్వం కాంగ్రెస్‌పై నిందలు వేయడం విడ్డూరమన్నారు. ప్రభుత్వం ఏర్పడిన అతి తక్కువ కాలంలో జిల్లాలో పేరుకుపోయిన అన్ని సమస్యలనూ పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ దివాకర, ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా, ఏఎస్పీ శివం ఉపాధ్యాయ తదితరులు పాల్గొన్నారు.



ఏటూరునాగారంలోని ఐటీడీఏ కార్యాలయంలో కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న మంత్రి సీతక్క

నేడు డయల్ యువర్ డీఎం

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ ఆర్టీసీ) బస్‌డిపోలో ఈనెల 30న డయల్ యువర్ డిపోమేనేజర్ ప్రోగ్రాం ఉంటుందని డీఎం ఎం.శివప్రసాద్ శనివారం తెలిపారు. డయల్ యువర్ కార్యక్రమం మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉంటుందని తెలిపారు. సంస్థ అభివృద్ధికి జిల్లాలోని ప్రయాణికులు సెల్ నెంబర్: 9959226054కు అమూల్యమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని సూచించారు.

పేదల గుండె చప్పుడు ఎన్టీఆర్

• టీడీపీ పార్లమెంట్ కన్వీనర్ రాంచందర్‌రావు



గంధంపల్లిలో ఎన్‌టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న రాంచందర్‌రావు

బయ్యారం,మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం తుద వరకు పోరాడిన నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) ప్రజల గుండె చప్పుడని టీడీపీ పార్లమెంట్ కన్వీనర్ కొండపల్లి రాంచందర్‌రావు కొనియాడారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా శనివారం గంధంపల్లిలో ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ నాడు తెలంగాణ గడ్డపై టీడీపీ స్థాపించిన ఎన్టీఆర్ పేదలకు రేషన్ ద్వారా రెండు రూపాయలకే కేజీ బియ్యం, జనతా వస్త్రాలు, స్త్రీలకు ఆస్తిలో సమాన హక్కు, మండల వ్యవస్థ లాంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. కార్యక్రమంలో టీడీపీ శ్రేణులు శ్రీను, పాపారావు, శివ, రాజారావు, వెంకటేశ్వరరావు, శేషగిరి పాల్గొన్నారు.

కారు, బైక్ ఢీ : ఒకరికి తీవ్ర గాయాలు

మహబూబాబాద్ రూరల్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): కారు, బైక్ ఢీకొన్న ఘటనలో ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన మహబూబాబాద్‌లోని కలెక్టరేట్ కార్యాలయం సమీపంలో శనివారం చోటుచేసుకుంది. టౌన్ సీఐ దేవేందర్ తెలిపిన వివరాల ప్రకారం... మహబూబాబాద్ మండలం మాధవాపురం గ్రామానికి జర్పుల నర్సింహా తన ద్విచక్ర వాహనంపై మహబూబాబాద్‌కు ప్రతిరోజు కూలీ నిమిత్తం వచ్చి వెళ్తుంటాడు. రోజు లాగానే ఉదయం కూలీ పనుల నిమిత్తం ఇంటి నుంచి ద్విచక్ర వాహనంపై మహబూబాబాద్‌కు వస్తున్నాడు. ఈ క్రమంలో కలెక్టరేట్ కార్యాలయ సమీపంలోకి రాగానే మహబూబాబాద్ నుంచి సాలార్‌తండా వైపు వెళ్తున్న కారు అతివేగంగా నర్సింహా బైక్‌ను ఎదురుగా ఢీకొట్టింది. ఈ ఘటనలో నర్సింహాకు తీవ్ర గాయాలు కాగా, స్థానికులు 108 ద్వారా చికిత్స నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించారు. బాధితుడి భార్య పార్వతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య



రవీందర్ (ఫైల్)

కాటారం, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): అప్పుల బాధతో రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో శనివారం చోటుచేసుకుంది. కాటారం ఎస్సై-2 శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం... గంగారం గ్రామానికి చెందిన చల్ల రవీందర్(43) భార్య స్వర్ణలతో కలిసి వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. వీరికి ఇద్దరు కుమారులు. తనకున్న రెండెకరాలతో పాటు మరో 3.10 ఎకరాలను కౌలుకు తీసుకొని రవీందర్ వ్యవసాయం చేస్తున్నాడు. వరి, పత్తి పంటలు సాగు చేస్తున్నాడు. ప్రకృతి వైపరీత్యాలకు తోడు తెగుళ్లు ఆశించగా పంటల దిగుబడి సరిగా రాలేదు. దీంతో మొత్తం సుమారు రూ.10లక్షల అప్పు పేరుకుపోయింది. దాన్నెలా తీర్చాలనే మనస్తాపంతో శుక్రవారం రాత్రి రవీందర్ గడ్డి మందు తాగి తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. కుటుంబ సభ్యులు అతడిని మండల కేంద్రంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ప్రాథమిక చికిత్స చేసి వరంగల్‌కు రెఫర్ చేశారు. ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ రవీందర్ శనివారం మృతి చెందాడు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

కృష్ణ ఎక్స్‌ప్రెస్ రైలులో పొగలు

డోర్నకల్(మహబూబాబాద్ జిల్లా), మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : తిరుపతి నుంచి ఆదిలాబాద్ వెళ్తున్న కృష్ణ ఎక్స్‌ప్రెస్‌లోని ఎస్-1 బోగీలో పొగలు రావడంతో రైలును డోర్నకల్ రైల్వేస్టేషన్‌లో 15నిమిషాల పాటు శనివారం సాయంత్రం నిలిపివేశారు. దీంతో సమాచారం తెలుసుకున్న రైల్వే సీఎన్‌డబ్ల్యూ సిబ్బంది బోగీ వద్దకు చేరుకుని రైలును పరిశీలించారు. బ్రేక్ పట్టివేయడంతోనే పొగలు వచ్చినట్లు తెలిసింది. సిబ్బంది బ్రేక్‌ను సరిచేసిన అనంతరం రైలును యథావిధిగా పంపించారు. తొలుత విజయవాడ సమీపంలోని కొండపల్లి వద్ద ఇంజన్ ప్యాంట్ రాపిడికి గురికావడంతో రైలు ఇంజన్ ఆగిపోయింది. దీంతో అక్కడసైతం మరో ఇంజన్‌ను అమర్చి రైలును పంపించారు. రెండు సంఘటనలతో కృష్ణ ఎక్స్‌ప్రెస్ రెండున్నర గంటలకుపైగా ఆలస్యంగా నడిచింది.

కాటారం రేంజ్ అడవుల్లోకి పెద్ద పులి



కాటారం రేంజ్ అడవుల్లో పులి పాదముద్ర

కాటారం, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : కాటారం రేంజ్ అడవుల్లో పెద్దపులి మళ్లీ కలవరపెడుతోంది. వంట చెరుకు తేవడానికి శనివారం తెల్లవారుజామున ఎడ్లబండిలో అడవికి వెళ్లిన గుమ్మళ్లపల్లి వాసులు సారయ్య, రాజుకు ఒడిపిలవంచ ఎర్రచెరువు సమీపంలో నీళ్లు తాగి వెళ్తున్న పులి ఎదురైంది. దీంతో వారు భయాందోళనలతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని కేకలు వేశారు. చెరువు వైపు కాలకృత్యాల కోసం వచ్చిన ఒడిపిలవంచ గ్రామస్థులు ఇద్దరు సైతం కేకలు వేయడంతో పులి అడవి లోపలికి వెళ్లిపోయింది. దీంతో వంట చెరుకు మాట దేవుడెరుగు ప్రాణాలు దక్కాయంటూ సారయ్య, రాజు ఎడ్లబండిని తిప్పుకొని తిరిగి ఇంట్లో వచ్చిపడ్డారు. ఈవిషయం తెలిసి కాటారం రేంజర్ స్వాతి, డిప్యూటీ రేంజర్ సురేందర్, బేస్ క్యాంప్ సిబ్బంది రాజు తదితరులు అడవుల్లోకి వెళ్లి పులి జాడ కోసం వెతికారు. వారికి పులి పాదముద్రలు కనిపించాయి. పులి గూడూరు, వీరాపూర్ అడవుల వైపు వెళ్తున్నట్లు పాదముద్రల ద్వారా గుర్తించారు. పది రోజుల క్రితం వరకు కాటారం, మహదేవపూర్ రేంజ్‌ల అడవుల్లో సంచరించి యామన్‌పల్లి రేంజ్ మీదుగా జిల్లా సరిహద్దుల వైపు వెళ్లిన మగ పులే తిరిగి కాటారం రేంజ్ అడవుల్లోకి వచ్చినట్లు తెలుస్తోంది. గతంలో సంచరించిన పులే మళ్లీ వచ్చినట్టు పాదముద్రల ద్వారా తెలుస్తోందని అటవీ శాఖ అధికారులు అంటున్నారు. ఈనేపథ్యంలో అడవుల్లో ఉపాధిహామీ పథకం కింద పనులు చేస్తున్న కూలీలకు అధికారులు అవగాహన కల్పించి హెచ్చరించారు. పులి సంచరిస్తున్న దృష్ట్యా ఎవరూ అడవుల్లోకి వెళ్లొద్దన్నారు.

కేసీఆర్ విధానాలనే రేవంత్‌రెడ్డి అవలంబిస్తున్నారు

• సమగ్ర సర్వే రిపోర్టులను ఎందుకు బహిర్గతం చేయలేదు..

• ఎల్‌హెచ్‌పీఎస్ జాతీయ అధ్యక్షుడు వడ్త్యా దాసురాంనాయక్



సభలో అభివాదం చేస్తున్న ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు

నెహ్రూసెంటర్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత ఏర్పడిన ప్రభుత్వంలో కేసీఆర్ విధానాలనే నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అవలంబిస్తున్నారని లంబాడీ హక్కుల పోరాట సమితి(ఎల్‌హెచ్‌పీఎస్) జాతీయ అధ్యక్షుడు వడ్త్యా దాసురాంనాయక్ ఆరోపించారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పేరాల కట్టయ్య ఫంక్షన్ హాల్‌లో శనివారం నిర్వహించిన ఎల్‌హెచ్‌పీఎస్ మానుకోట సభ ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బానోత్ రమేష్‌నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్‌ప్రభుత్వంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా సమగ్రకుటుంబ సర్వేను చేయించారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో సమగ్ర కులగణన సర్వే చేయించారని కానీ, ఆ సర్వే రిపోర్టులను ఎందుకు బహిర్గతం చేయలేదని ప్రశ్నించారు. కులాల వారీగా జనాభా లెక్కలను బహిర్గతం చేసి డిక్లరేషన్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. కానీ, కేసీఆర్ ప్రభుత్వంలో వాటిని బహిర్గతం చేయకపోగా.. నేటి రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలోనూ బహిర్గతం చేయకపోవడం కేసీఆర్ అవలంబించిన విధానాన్ని రేవంత్‌రెడ్డి కూడా తూచా తప్పకుండా అవలంబిస్తున్నారని పేర్కొన్నారు. ఏజెన్సీలో గిరిజనులు పోడు భూముల సమస్యలు పరిష్కారం కాక ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. వాటికి ప్రభుత్వాలు పరిష్కారం చూపకుండా కులాల మధ్య చిచ్చు పెడుతున్నాయని పేర్కొన్నారు. ఏజెన్సీలో కనీసం నడవడానికి తారురోడ్లు, సీసీ రోడ్లు లాంటి సౌకర్యాలు కల్పించడంలో విఫలమవుతున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గుగులోతు భీమానాయక్, తేజావత్ వాసునాయక్, శాంతిబాయి, భూక్య రాజేష్ నాయక్, బాలాజీ నాయక్, మాజీ కౌన్సిలర్ భూక్య శ్రీనునాయక్ పాల్గొన్నారు.

నేటినుంచి శ్రీరామాలయంలో నవరాత్రి ఉత్సవాలు

• హాజరుకానున్న మానుకోట ఎమ్మెల్యే మురళీనాయక్



మహబూబాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శ్రీసీతారాముల కల్యాణ ఆహ్వాన పత్రికలను ఆవిష్కరిస్తున్న మురళీనాయక్

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని శ్రీ రామాలయంలో తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినం అయిన ఆదివారం నుంచి ఏప్రిల్ 6 వరకు శ్రీసీతారామ కల్యాణ వసంత నవరాత్రి మహోత్సవాలు జరుగనున్నాయి. ఇందులో భాగంగా మానుకోటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం 67వ శ్రీసీతారామ కల్యాణ వసంత నవరాత్రి మహోత్సవాల కరపత్రాలను ఎమ్మెల్యేతో పాటు, కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీసీతారామ కల్యాణవసంత నవరాత్రి మహోత్సవాలను కమిటీ సభ్యులు విజయవంతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. అర్చకులు తాటిపాముల నర్సింహమూర్తి, రాధాకృష్ణమూర్తిలచే వేదమంత్రోచ్ఛరణల నడుమ 30న ఉగాది పండుగ రోజున పట్టణంలో శ్రీసీతారామ, లక్ష్మణ, ఆంజనేయ ఉత్సవ విగ్రహాల ఊరేగింపు మంటప ప్రవేశ పూజాకార్యక్రమాలుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమాల ప్రారంభోత్సవాలకు ముఖ్య అతిథిలుగా ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ హాజరుకానున్నారు. సాయంత్రం 6.30 గంటలకు అర్చకులతో పంచాంగ శ్రవణం, ఉగాది కవి సమ్మేళనం ఉంటుందని పేర్కొన్నారు. 31న భాగవత అవతరణ, ఏప్రిల్ 1న భీష్మస్తవం-భగవద్గీతావతరణ, 2న పరీక్షిత్తుకు భాగవత బోధన, శ్రీ కృష్ణలీలలు, 3 క్షీరసాగర మథనం, 4న రామాయణ బాలకాండ-విశ్వామిత్ర యాగసంరక్షణ, 5న రామాయణ బాలకాండ-సీతాకళ్యాణము, 6న మధ్యాహ్నం 11.52 గంటలకు శ్రీసీతారామ చంద్రస్వామి కల్యాణ మహోత్సవం ఉంటుందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ బాధ్యులు చౌడవరపు మోహన్‌రావు, ఓంనారాయణలోయ, డాక్టర్ ఇంద్రసేనారెడ్డి, లక్ష్మీనారాయణ, ప్రవీణ్‌కుమార్, గురునాథరావు, రాజుగౌడ్, ఎడ్ల రమేష్, సురేష్, రాజేశ్వర్‌రావు, గిరిధర్‌గుప్తా, రాజు, లక్ష్మీనర్సింహరావు పాల్గొన్నారు.

విద్యాసంస్థల్లో ముందస్తు ఉగాది వేడుకలు..

మహబూబాబాద్ మునిసిపాలిటీ పరిధిలోని శనిగపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు దాశరథి శ్రీధర్ నేతృత్వంలో ఉగాది వేడుకలు నిర్వహించి పండుగ ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకన్న, ప్రభాకర్, పర్వతాలు, చైతన్య, కీర్తన, కమల, స్వాతి, చాందిని పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని నూకల రాంచంద్రారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ముందస్తు ఉగాది వేడుకలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, అధ్యాపకులు శ్రీనివాస్, అనిల్, సాంబశివరావు, అన్నపూర్ణ, సుమన్, హతిరాం, కాశిం, నాగరాజు, నరేష్ పాల్గొన్నారు. మానుకోట పట్టణంలోని బ్యాంకు కాలనీలోని సంస్థ కార్యాలయంలో శుభోదయం సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉగాది పర్వదినాన కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షుడు సంకెపల్లి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. కవి సమ్మేళనంలో పాల్గొనే రచయితలు సెల్ నెంబర్ : 90002 45448ను సంప్రదించాలన్నారు.

ఎగ్జామ్ సెంటర్ బయటే ఫోన్లు!

• 'ఆంధ్రజ్యోతి' కథనంపై పోలీసుల దర్యాప్తు ముమ్మరం

ములుగు, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): నిబంధనలకు విరుద్ధంగా జిల్లాకేంద్రంలోని పదో తరగతి పరీక్షా కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు తీసుకువెళ్లడమే కాకుండా అభ్యంతరం తెలిపిన పోలీసు అధికారులపై వాగ్వాదానికి దిగిన చీఫ్ సూపరింటెండెంట్ ఎట్టకేలకు దారిలోకి వచ్చారు. శనివారం నాటి పరీక్ష నిర్వహణ విధులకు హాజరైన సదరు సీఎస్ తనతోపాటు ఇన్విజిలేటర్ల ఫోన్‌లను గేటు వద్దే పోలీసులకు అప్పగించారు. 'పదో తరగతి పరీక్షా కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు' శీర్షికన 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనం స్థానికంగా చర్చనీయాంశమైంది. బందోబస్తు విధుల్లో ఉన్న సీఐ శంకర్ పట్ల చీఫ్ సూపరింటెండెంట్ బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడాన్ని పోలీసు అధికారులు సీరియస్‌గా తీసుకున్నట్లు తెలుస్తోంది. విధులకు ఆటంకం కలిగించారనే కోణంలో సదరు సీఎస్‌పై చర్యలు తీసుకునే అవకాశమున్నట్లు సమాచారం. కాగా, ఈ పరీక్షా కేంద్రంలో మొత్తం 150 మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారు. ఇన్ని రోజులు మొబైల్ ఫోన్‌లను పరీక్షా కేంద్రంలోకి తీసుకువెళ్లిన సీఎస్, ఇన్విజిలేషన్ సిబ్బంది ప్రశ్నాపత్రాలను ఏమైనా లీక్ చేశారా..? ప్రైవేటు విద్యాసంస్థలతో లోపాయికారి సహకారం కోసం సంప్రదించారా..? అనే కోణాల్లో నిఘా వర్గాలు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది. మరో వారం రోజుల్లో ఈ అంశంపై నివేదిక రూపొందించి ఉన్నతాధికారులకు అందజేసేందుకు పోలీసు ఇంటలీజెన్స్, స్పెషల్ బ్రాంచ్ అధికారులు చర్యలు ముమ్మరం చేశారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మహబూబాబాద్
ఆదివారం 30 మార్చి 2025



ఉపాధి కూలీలకు రోజుకు రూ.307 వేతనం

మహబూబాబాద్ రూరల్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : ఉపాధిహామీ కూలీలకు ఏప్రిల్ 1వ తేదీ నుంచి రూ.307లు చెల్లించనున్నారు. కేంద్రం ప్రభుత్వం రెండ్రోజుల క్రితం జాతీయ ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు ప్రస్తుతం రూ.300 ఇస్తుండగా అదనంగా మరో రూ.7లు కలిపి రూ.307లను ఇచ్చే విధంగా జీవో జారీ చేశారు. మహబూబాబాద్ జిల్లాలోని 18 మండలాల పరిధిలో 487 గ్రామపంచాయతీల్లో మొత్తం 2,19,839 జాబ్‌కార్డుల ద్వారా 4,61,788 మంది కూలీలు లబ్ధిపొందనున్నారు.

శ్రీ విశ్వావసుకు స్వాగతం



నేడు తెలుగు సంవత్సరాది ఉగాది

రేపు ముస్లింల రమజాన్ పండుగ
ఒక్కరోజు తేడాతో రెండు వేడుకలు

మహబూబాబాద్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : భిన్నత్వంలో ఏకత్వంలా కలిసి మెలిసి జీవించే.. భారతదేశంలో విభిన్న కులాలు, మతాలు ఆచరించే సంప్రదాయ పండుగలు అప్పుడప్పుడు ఒకేరోజు.. కొన్నిసార్లు ఒకట్రెండురోజులు అటు.. ఇటుగా వస్తూ పోతుంటాయి. యావత్ ప్రజానీకం పరస్పరం వారి.. వారి పండుగలను గౌరవిస్తూ.. ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ.. ఐకమత్యాన్ని చాటడం భారత ప్రజలకే సాధ్యం అనడం అతిశయోక్తి కాదు. ఈ ఏడాది తెలుగు సంవత్సర ఆది (తొలి) పండుగగా ఆరంభమయ్యే శ్రీవిశ్వావసు నామ సంవత్సర ఉగాది ఈనెల 30న జరుపుకుంటుండగా ఇదే రోజుతో ముస్లింలు నెలరోజుల ఉపవాస దీక్షలు ముగించుకుంటూ సాయంత్రం నెలవంక దర్శనంతో మరుసటి రోజు అంటే 31న రంజాన్ పండుగను ఘనంగా జరుపుకోబోతున్నారు. భారతదేశంలో ఒకవేళ నెలవంక దర్శనం కాకున్నా.. ఇతర దేశాల్లో నెలవంక దర్శనమైనా పండుగ యథావిధిగా జరుగుతుంది. అంతేకాకుండా ఢిల్లీ నుంచి హిలాల్ కమిటీ ప్రకటిస్తుంది. అనివార్య కారణాలతో నెలవంక దర్శనం కానిపక్షాన రంజాన్‌పండుగ ఏప్రిల్ 1న నిర్వహించుకుంటారు.

ఈ ఏడాది శ్రీవిశ్వావసుతో షురూ..

అన్నదమ్ముల మధ్య అనుబంధాలు, అక్కచెల్లెల ఆప్యాయతలు, పెద్దల దీవెనలు వెరసి తెలుగిళ్లలో సుఖసంతోషాలు మమతానురాగాలు విరిసే తొలి సంవత్సరాది ఉగాది శ్రీవిశ్వావసు నామ సంవత్సరంలోకి ఈ ఆదివారంతో అడుగిడుతున్నాం. ఆదివారం (నేటి) నుంచి ఆద్యంతం శుభం జరుగాలని అన్నివర్గాల ప్రజలు కోరుకుంటున్నారు. వివిధ వ్యాపారవర్గాలతో పాటు రాజకీయ నాయకులయితే పంచాంగం ద్వారా తమ భవిష్యత్ పూలపాన్పులా ఉండాలని ఆశపడుతున్నారు. హిందూ సంస్కృతీసంప్రదాయాలకు అద్దం పట్టే తెలుగు తొలి పండుగను చైత్రశుద్ధపాడ్యమి నాడు జరుపుకోవడం ఆనవాయితి. కొత్త జీవితానికి శుభారంభం పలికే సమయం ఉగాది పర్వదినం. తీయ నైన వసంత కోకిల పాటలు, షడ్రుచుల కలయికగా పులుపు, తీపి, ఉప్పు, కారం, చేదు, వగరుల సమ్మేళనమే ఉగాది పచ్చడి లాంటి మిళితమైన జీవన ప్రయాణానికి మార్గనిర్దేశం చేస్తోంది. వసంత రుతువు ఆరంభమయ్యే రోజే చైత్రశుద్ధపాడ్యమి ఈ రోజు అశ్విని నక్షత్రం ఉంటుంది. మాసాల్లో చైత్రం, తిథుల్లో పాడ్యమి, నక్షత్రాల్లో అశ్విని అగ్రభాగంలో ఉంటాయి. అంటే కాలచక్ర గమనంలో ఏ ఏడాదికి ఆ ఏడాది మళ్లీ మొదలయ్యే రోజునే తెలుగు సంవత్సరాది ఉగాదిగా పిలుచుకుంటారు. పాత సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ షడ్రసోపేతమైన పచ్చడితో కొత్త ఏడాదికి స్వాగతం పలికేదే ఈ ఉగాది.


ఉగాది నుంచే ప్రకృతి వైద్యం..

వసంత రుతువులో వచ్చే ఉగాది సమయంలో అనేక రకాల విషజ్వరాలు, ఆటలమ్మ, ఇతరత్రా వ్యాధులు వ్యాపించే సమయంగా వైజ్ఞానికులు పేర్కొంటారు. ఈ సమయంలో ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తీసుకోవడానికి ఉగాది పండుగా కీలకమని, ఉగాది పచ్చడి దివ్య ఔషధమని విశ్వసిస్తారు. పచ్చడిలో వాడే వేపపువ్వు కడుపులో ఉండే నులిపురుగులను చంపేస్తోందని, వేపగాలి, ఆటలమ్మ, అమ్మోరు లాంటి వ్యాధులను దరి చేరనీయదని చెబుతారు. మామిడి యాంటివైరల్ లక్షణాలను కలిగి ఉండి కఫం, వాతం, పైత్యం లాంటి దోషాలను అదుపులో ఉంచుతోందని పేర్కొంటారు. తైలాభ్యంగన స్నానం వల్ల శరీరంలో ఉన్న విషపదార్థాలు తొలగిపోతాయని దీనికి తోడు పండుగ నాడు ఇల్లు శుభ్రం చేసి గడపకు మామిడి తోరణాలు, బంతిపువ్వులు కట్టడం వల్ల వాతావరణ పరిస్థితుల నుంచి రోగాలు సక్రమించే అవకాశం తగ్గిపోతుందంటారు. బంతిపూవ్వులు యాంటిసెప్టిక్, యాంటిబయోటిక్ లక్షణాలను కలిగి ఉంటాయని మామిడి ఆకులు ఇంట్లోకి రోగక్రిములు రాకుండా చూస్తాయని పేర్కొంటారు.

రేపే రంజాన్ పండుగ..

ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ముస్లింలు రంజాన్ మాసంలో నియమ నిబంధనలతో చేపట్టిన

మిగతా 10వ పేజీలో...





మహబూబాబాద్ నెహ్రూసెంటర్‌లో మామిడి కాయలు, ఆకులు కొనుగోలు చేస్తున్న ప్రజలు

- పండుగ జరుపుకొనేందుకు ప్రజలంతా సిద్ధం
- ఆలయాల్లో పంచాంగ శ్రవణం, కవి సమ్మేళనాలకు ఏర్పాట్లు

రంజాన్ వేళలు
ఇఫ్తార్: 6:35 (ఆదివారం సాయంత్రం)



రేఖ్యాతండాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న మామిడాల యశస్వినిరెడ్డి, ఝాన్సీరెడ్డి

అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

- పాలకుర్తిని మోడల్ నియోజకవర్గం తీర్చిదిద్దుకుందాం
- ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి

పెద్దవంగర, మార్చి29 (ఆంధ్రజ్యోతి) : అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి స్పష్టం చేశారు. శనివారం పోచారం శివారు రేఖ్యాతండాలో ఇందిరమ్మ లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డితో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో పాలకుర్తిని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుకుందామని తెలిపారు. తహసీల్దార్ వీగంటి మహేందర్, ఎంపీడీవో వేణుమాదవ్, మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, మాజీ ఎంపీపీ ఎర్ర సబిత వెంకన్న, బ్లాక్ అధ్యక్షుడు హమ్య నాయక్, రంగు మురళిగౌడ్, గోపాల్, వెంకన్న, దుంపల శ్యామ్, సీతారామ్‌నాయక్, శ్రీనివాస్, రాజుయాదవ్, సైదులు, రవి,వేణు, హరిక్రిష్ణ, యాకన్న, సమ్మయ్య, మల్లేష్, కరుణాకర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ ధ్యేయం

తొర్రూరు, (ఆంధ్రజ్యోతి) : గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు. మడిపెల్లిలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.12 లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం తొర్రూరులోని జమా మజీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. మొదట ముస్లింలకు, మత పెద్దలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం కోసం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డి, నాయకులు సుంచు సంతోష్, సోమరాజశేఖర్, శ్రీనివాస్, సోమిరెడ్డి, బాపురెడ్డి, రాంచంద్రయ్య, సురేందర్ రెడ్డి, తూనం శ్రావణ్, రామలింగం, రాంరెడ్డి, పాపిరెడ్డి, జమా మజీదు ముస్లిం మతపెద్దలు మౌలానా, జలీల్, అమీర్, ఇమ్రాన్, ముస్లిం సోదరులు ఉన్నారు.

మత సామరస్యానికి ప్రతీక రంజాన్

ఎంపీ బలరాంనాయక్, ఎమ్మెల్యే మురళీనాయక్

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పర్వదినం అని ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. మహబూబాబాద్‌లోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట శనివారం ప్రభుత్వం ఆధ్వర్యంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం సోదరులు ఆనందోత్సవాల నడుమ రంజాన్ పర్వదినాన్ని జరుపుకునేందుకు నిధులు కేటాయించిందన్నారు. ప్రతీ ఒక్కరు కులమతాలకు అతీతంగా అన్ని పండుగలను సోదరాభావంతో జరుపుకొని మత సామరస్యాన్ని పాటించాలని సూచించారు. పార్లమెంటు సభ్యుడు పోరిక బలరాంనాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని కులాలకు సముచిత స్థానం కల్పిస్తుందన్నారు. అనంతరం ఖబరస్థాన్‌ను స్వచ్ఛందంగా చందాలు వసూలు చేసి అభివృద్ధి చేసిన నయీం, మక్బూల్, ముస్లిం పవిత్రస్థలమైన మక్కాను దర్శించుకొని వచ్చిన అసద్అలీని శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి శ్రీనివాస్‌రావు, ముస్లిం మతపెద్దలు సయీద్ ఆహ్మద్ రిజ్వీ, ఖలీల్, మౌలీసాబ్, సత్తార్, రఫీ, జమీల్, యాకూబ్‌పాషా, నజీర్, అతీప్, జాకీర్, ఖాజా, అత్యధిక సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు.



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఇఫ్తార్ విందులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మురళీనాయక్

- డోర్నకల్‌లో కుందోజు విధిలో నిర్వహించిన ఇఫ్తార్ వేడుకల్లో ఎంపీ బలరాంనాయక్ హాజరై ముస్లింలకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణవేణి, డీటీ వీరన్న, మజీద్‌ఏ ఉస్మానియా చైర్మన్ సలీంపాష, సుమీర్‌చంద్‌జైన్, ఖదర్‌బాబా, ఖాసీం, మాధ శ్రీనివాస్, మల్లం అనిల్, తాళ్లూరి హనుమా, శంకర్, యాకూబ్‌పాషాలతో పాటు ముస్లింలు పాల్గొన్నారు.

అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తు చేసుకోవాలి

తొర్రూరు, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ (బాలురు) డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకానికి అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ ఎ.హరిప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మహాత్మా జ్యోతిబా పూలే డిగ్రీ కళాశాలలో ఏప్రిల్, మే నెలలకు వృక్షశాస్త్రం, ఆర్థికశాస్త్రం రెండు ఖాళీలు ఉన్నాయని, అర్హులైన అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులలో పీహెచ్‌డీ ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు మం డలంలోని నాంచారి మడూరులో గల పాత నవోదయ పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న జ్యోతిబా పూలే డిగ్రీ కళాశాలలో సంప్రదించాలని, ఫోన్ 9989418015 నంబరులో సంప్రదించాలన్నారు.

టీడీపీ ఆవిర్భావంతోనే రాజ్యాధికారం

- పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి పుల్లయ్య

కురవి, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించడం ద్వారానే బలహీనవర్గాలకు రాజ్యాధికారం లభించిందని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య అన్నారు. కురవి మండలం బలపాలలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూతెలంగాణలో టీడీపీని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పేరం వీరస్వామి, ప్రధాన కార్యదర్శి నామ వెంకటేశ్వర్లు, రేపాకుల శ్రీనివాస్, మొగిలిచర్ల రాములు, రాజ్‌కుమార్, కడియాల సత్యం, వెంకన్న పాల్గొన్నారు.



బలపాలలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి పుల్లయ్య



రైతు వేదికలో మాట్లాడుతున్న విజయనిర్మల

వరికోత మిషన్లు వచ్చిన తర్వాతే పంట కోయాలి

జిల్లా వ్యవసాయాధికారి విజయనిర్మల

మహబూబాబాద్ అగ్రికల్చర్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : వరికోత యంత్రాలు వచ్చిన తర్వాతనే వరి పంటను కోయాలని జిల్లా వ్యవసాయాధికారిణి విజయనిర్మల రైతులకు సూచించారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పంట కోతకోసే సమయంలో గ్లోబర్‌స్పీడ్ 18-20 ఆర్పీఎం ఉండే విధంగా చూసుకోవాలని చెప్పారు. వరి కోత యంత్రాలు సరిగ్గా ఉపయోగించకోకపోవడం ద్వార కొనుగోలు సమయంలో తూర్పార యంత్రంతో మళ్లీ తూర్పార పట్టడం రైతులకు అదనపు శ్రమ అవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పి.జైపాల్‌రెడ్డి, మహబూబాబాద్ డివిజన్ ఏడీఏ శ్రీనివాసరావు, మండల వ్యవసాయాధికారి ఎన్.తిరుపతిరెడ్డి, ఏఈవోలు, వివిధ మండలాల వరికోత యంత్రాల యాజమానులు పాల్గొన్నారు.

ఉగాదికి వేళాయే



ఇనుగుర్తి ప్రాథమిక పాఠశాలలో ఉగాది వేడుకలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఉగాది పర్వదినం సందడి నెలకొంది. మానుకోట పట్టణంతో పాటు మునిసిపాలిటీలు, మండల కేంద్రాలు, పల్లెలు బంధుమిత్రులతో కళకళలాడుతున్నాయి. ఆదివారం జిల్లా వ్యాప్తంగా ప్రజలు తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని జరుపుకునేందుకు సన్నద్ధమయ్యారు. అన్నదమ్ముల మధ్య అనుబంధాలు, అక్కచెల్లెల ఆప్యాయతలు, పెద్దలదీవెనలు వెరసి తెలుగిళ్లలో సుఖ సంతోషాలు మమతానురాగాలు విరిసే తొలి సంవత్సరాది ఉగాది శ్రీవిశ్వావసు నామ సంవత్సరంలోకి నేడు అడుగిడుతున్నాం. పండుగ ఆరంభం నుంచి ఆద్యంతం శుభం జరుగాలని యావత్ ప్రజానికం కోరుకుంటోంది.

కొత్త జీవితానికి శుభారంభం పలికే సమయం ఉగాది పర్వదినం. తీయనైన వసంత కోకిల పాటలు, షడ్రుచుల కలయికగా పులుపు, తీపి, ఉప్పు, కారం, చేదు, వగరుల సమ్మేళనమే ఉగాది పచ్చడి లాంటి మిళితమైన జీవన ప్రయాణానికి మార్గనిర్దేశం చేస్తోంది. వసంతరుతువు ఆరంభమయ్యే రోజే చైత్రశుద్ధపాడ్యమి ఈ రోజు అశ్విని నక్షత్రం ఉంటుంది. మాసాల్లో చైత్రం, అతిథిల్లో పాడ్యమి, నక్షత్రాల్లో అశ్విని అగ్రభాగం లో ఉంటాయి. అంటే కాలచక్ర గమనంలో ఏ ఏడాదికి ఆ ఏడాది మళ్లీ మొదలయ్యే రోజునే తెలుగు సంవత్సరాది ఉగాదిగా పిలుచుకుంటారు. పాత సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ.. షడ్రసోపేతమైన పచ్చడితో కొత్త ఏడాదికి స్వాగతం పలికేదే ఈ పర్వదినం.

పంచాంగ శ్రవణం, కవి సమ్మేళనం..

ఉగాది పర్వదినాన పంచాంగ శ్రవణానికి ఎంతో ప్రాశస్త్యముంది. ఉగాది నాడే ఆదాయ, వ్యయా లు, రాజ్యపూజ, అవమానాలు, కందాయఫలాలు, రాశిఫలాలు తెలియజేసే పంచాంగం ఈ పండుగనాడు వినేందుకు ఆలయాల్లో ఏర్పాట్లు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతాంగం ఉగాది నాడు దేవాలయాలకు వెళ్లి అర్చకులను కలసి ఏ కార్తెలో వర్షాలు కురుస్తాయి. ఈ ఏడు గ్రహణాలు ఏవైనా ఉన్నాయా.! ఏరువాక ఎప్పుడు సాగాలి లాంటి కీలక అంశాలను తెలుసుకునేందుకు సన్నద్ధమయ్యారు. దీనికి తోడు ఉగాది అంటే కవిసమ్మేళనాలకు కూడా పెట్టింది పేరు. సరస్వతీ పుత్రులైన కవులు, రచయితలకు సన్మానాలు చేసి గౌరవించుకునేందుకు కవులు, రచయితలు ఏర్పాట్లు చేశారు.

మామిడి కాయలు.. వేపపువ్వు అమ్మకాలు..

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని నెహ్రూసెంటర్, శ్రీనివాససెంటర్, మదర్‌థెరిస్సా సెంటర్‌లలో తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పర్వదినం రోజున చేసే పచ్చడి కోసం మామిడి కాయలు, వేపపువ్వులు విక్రయాలతో ఆ ప్రాంతం సందడిగా మారింది.

'శ్రీవిశ్వావసు'కు స్వాగతం

(9వ పేజీ తరువాయి)

ఉపవాస దీక్షలు ఆదివారం నెలవంక దర్శనంతో ముగియనున్నాయి. ఆపై ఈనెల 31న సోమవారం రంజాన్ పండుగను జరుపుకోనున్నారు. ప్రపంచ వ్యాప్తంగా సుమారు వంద కోట్లమంది ముస్లింలు సంప్రదాయ సిద్ధంగా ఆచరించే పవిత్ర మాసం రంజాన్ ఉపవాసాల పండుగగా ప్రసిద్ధి చెందింది. ఈనెల రోజుల పాటు ఉపవాసాలు ఉండి పేదల ఆకలి గుర్తెరుగుతూ ఆపై రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించుకుంటారు. మత సామరస్యానికి, భక్తి భావానికి ప్రఖ్యాతి గాంచిన విశిష్టమైన శుభప్రదమైన రంజాన్ మాసానికి స్వాగతం పలకడానికి షాబాన్ మాసం నుంచే అన్నివిధాల ముస్లింలు సిద్ధపడి ఉంటారు. చంద్రదర్శనాన్ని బట్టి ఈ ఉపవాసాల మాసం 29 లేక 30 రోజుల పాటు కొనసాగుతుంది.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉగాది వేడుకలు

కేసముద్రం, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : కేసముద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉగాది పండుగను పురస్కరించుకొని ఉత్సవాలను నిర్వహించారు. తెలుగు అధ్యాపకుడు ఎస్.ప్రవీణ్ ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి పంపిణీ చేసి పండుగ విశిష్టతను వివరించారు. అధ్యాపకులు లెంకల సంతోష్‌రెడ్డి, మైసయ్య, ఎండీ.మున్ని, గడిచెల రాజు, ఉడుత రవి, అల్వాల్ యాదగిరి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇనుగుర్తి ప్రాథమిక పాఠశాలలో..

● ఇనుగుర్తి, (ఆంధ్రజ్యోతి) : ఇనుగుర్తి ప్రాథమిక పాఠశాలలో ఉగాది పండుగను పురస్కరించుకొని శనివారం హెచ్‌ఎం వీరన్న ఆధ్వర్యంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగాది పచ్చడిని తయారు చేసి పంపిణీ చేశారు. ఎంఈవో రూపారాణి, ఉపాధ్యాయులు ఎం.వెంకటేశ్వచారి, కె.రేవతి, పి.సారంగపాణి, జి.వైడుర్యం, డి.యాకన్న పాల్గొన్నారు.

'అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి'

కేసముద్రం, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : కేసముద్రం మునిసిపాలిటీ పరిధిలో ఉపాధి హామీ పథకం రద్దు కావడంతో ఆ పథకంలో అభివృద్ధి పనులు అందకుండా పోయాయని, ప్రత్యేక నిధులు కేటాయించాలని డీసీసీ ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి కోరారు. ఈ మేరకు మహబూబాబాద్‌లో శనివారం ఎమ్మెల్యే మురళీనాయక్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.

ప్రజాసమస్యలను వెలికితీస్తే అక్రమ కేసులా?

● మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



మాట్లాడుతున్న ఎర్రబెల్లి దయాకర్‌రావు

మహబూబాబాద్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : ప్రజా సమస్యలను వెలికితీసిన వారిపై అక్రమ కేసులు పెడతారా? అని మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మహబూబాబాద్‌లోని సబ్‌జైల్లో జర్నలిస్టు సతీష్‌ను శనివారం పరామర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జర్నలిస్టులపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపుతున్నారని చెప్పారు. పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే, పోలీసులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా కథనాలు రాస్తే అలాంటి వారిపై అక్రమంగా కేసులు బనాయిస్తున్నారని, ఇది ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. కార్యక్రమంలో మునిసిపల్ మాజీ చైర్మన్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, పర్కాల శ్రీనివాసరెడ్డి, నాయిని రంజిత్, అశోక్‌నాయక్, మార్నేని రఘు, ఆవుల వెంకన్న, గంధసిరి ఉప్పలయ్య, నర్సింగ్ వెంకన్న, షరీఫ్, రాంచంద్రు, దాము, నవీన్ ఉన్నారు.



కొవ్వొత్తుల ప్రదర్శన చేస్తున్న పీవైఎల్ నాయకులు

విద్యార్థులు ఉద్యమించాలి

గంగారం, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో విద్యార్థులు ఉద్యమించాలని పీవైఎల్ మండల అధ్యక్షుడు ఈసం రామస్వామి పిలుపు నిచ్చారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 94వ వర్ధంతి వారోత్సవాల సందర్భంగా శుక్రవారం రాత్రి గంగారం, కోమట్లగూడెంలో కొవ్వొతులతో కాగడాలతో ప్రదర్శన చేసిన అనంతరం వారి చిత్రపటాలకు పూలమాలు వేసి నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడారు. మండలంలో వారం రోజుల పాటు గ్రామ గ్రామాన ఈ వారోత్సవాలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శ్రీశైలం, ఈసం శ్యాం, సారయ్య, జోగ వెంకటేశ్వరావు, మాడ నగేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఒకే దేశం, ఒకే ఎన్నికతోనే అభివృద్ధి

కేసముద్రం, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : ఒకేదేశం, ఒకే ఎన్నికతో వేలకోట్ల రూపాయల ప్రజాధనం ఆదా అవడమేకాకుండా పాలనాపరమైన సౌలభ్యం ఏర్పడి అభివృద్ధి జరుగుతుందని బీజేపీ జిల్లా నాయకుడు, గూడూరు మాజీ ఎంపీపీ చెల్పూరు వెంకన్న అన్నారు. కేసముద్రంలో శనివారం ఆ పార్టీ మండల వర్క్‌షాప్ మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు తుంపిళ్ల శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు పొదిల నర్సింహారెడ్డి, రడం వెంకన్న, ఆర్.వెంకటాచారి, బోగోజు నాగేశ్వరాచారి, ఖాసీం, ఉపేందర్, మధుకర్, గోపాల్‌రెడ్డి, లక్ష్మీనారాయణ నాగయ్య, మహేందర్‌రెడ్డి, వెంకన్న పాల్గొన్నారు.

'తెలుగు జాతి ఆత్మగౌరవం కోసం పుట్టిందే టీడీపీ'



టీడీపీ జెండాను ఆవిష్కరిస్తున్న పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి వెంకటనారాయణ

నెహ్రూసెంటర్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : తెలుగుజాతి ఆత్మగౌరవం కోసం పుట్టిందే తెలుగుదేశం పార్టీ అని ఆ పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి సుతారపు వెంకటనారాయణ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో పార్టీ 43వ ఆవిర్భావదినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వెంకటనారాయణ మాట్లాడుతూ టీడీపీ ఆవిర్భావంలోనే తొమ్మిది నెలల్లో అధికారం చేపట్టి రూ.2లకే కేజీ బియ్యం, ఇండ్లు, జనతా వస్త్రాలు అందించారని చెప్పారు. పటేల్, పట్వారీ వ్యవస్థలను నిర్మూలించి మండల వ్యవస్థను నెలకొల్పారని చెప్పారు. స్త్రీలకు ఆస్తిలో సమానహక్కు కల్పించి తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మహబూబాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ కన్వీనర్ కొండపల్లి రాంచందర్‌రావు, కొండపల్లి రాంచంద్రమ్మ, భూక్య సునీత, ప్రేమ్‌చంద్‌వ్యాస్, పిట్టల రాము, హరికిషన్, రాంరెడ్డి, ఎల్లయ్య, రాజన్న, భద్రు, నరేష్, రాము, నర్సింహా, ఇమ్రాన్,దేవేందర్ పాల్గొన్నారు.

● పెద్దవంగర, (ఆంధ్రజ్యోతి) : మండలంలోని అవుతాపురంలో టీడీపీ 44వ ఆవిర్భావ వేడుకలను టీడీపీ మండల అధ్యక్షుడు బైన భిక్షపతి, మాజీ ఎంపీపీ శంకర్‌రావు ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. శనివారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమ అనే సిద్ధాంతాలపై ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించి బడుగు బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమానికి కృషి అనేక సంక్షేమ పథకాలను అందజేశారని తెలిపారు. ప్రజల వద్దకే పాలన తెచ్చిన ఘనత టీడీపీకే దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు యాకయ్య, మహేష్ పాల్గొన్నారు.

బయటి కొనుగోళ్లపై రోడ్డెక్కిన వ్యాపారి

● సామాజిక మాధ్యమాల్లో వీడియో వైరల్ ● మార్కెట్ తీరుపై విమర్శలు

కేసముద్రం, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) :కేసముద్రం వ్యవసాయ మార్కెట్ బయట ఇష్టారాజ్యంగా కొంతమంది లైసెన్సు వ్యాపారులు మొక్కజొన్న, ధాన్యం, మిర్చి ఖరీదులు చేస్తుండడంపై తాజాగా ఓ వ్యాపారి రోడ్డెక్కి రైతులను బయట విక్రయించవద్దని వేడుకోవాల్సిన దుస్థితి నెలకొంది. స్థానిక ఓ వే్రబిడ్జి వద్ద రంగనాథ ట్రేడింగ్ కంపెనీకి చెందిన వ్యాపారి నాగరాజు రోడ్డుపై రైతులను బహిరంగంగా వేడుకుంటున్న వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. కేసముద్రం మార్కెట్లో మొక్కజొన్న క్వింటాకు రూ.2190 ధర పెడుతున్నామని, నాణ్యమైన సరుకు ఉంటే రూ.2200 వరకు మార్కెట్లో ధరలు ఉంటాయని, ట్రాక్టర్ డ్రైవర్లు వ్యాపారుల నుంచి కమీషన్లు తీసుకొని రైతులను మోసం చేయవద్దని, మార్కెట్ యార్డులో కూడా వే్రబిడ్జి ఉందని, మార్కెట్ గేట్లను తెరుస్తారని, ఎవరూ బయట విక్రయించవద్దని, మార్కెట్లోనే విక్రయించాలని' సదరు వ్యాపారి వీడియోలో విజ్ఞప్తి చేశాడు. ఇదిలా ఉండగా మార్కెట్ బయట కొంతమంది లైసెన్సు వ్యాపారులే కొద్దిరోజులుగా యథేచ్ఛగా సరుకులను కొనుగోళ్లు చేస్తుండడంతో ఈ ఖరీదులను నియంత్రించడంలో మార్కెట్ విఫలమైందని పలు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇదిలా ఉండగా శుక్రవారం మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య మార్కెట్లో సమావేశం ఏర్పాటుచేసి వ్యాపారులకు సూచించినప్పటికీ మార్కెట్ బయట కొనుగోళ్లు మాత్రం ఆగకపోవడం గమనార్హం.



సమావేశంలో మాట్లడుతున్న ఇఫ్టూ నేతలు

'సభను జయప్రదం చేయండి'

మహబూబాబాద్ రూరల్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : భవన నిర్మాణ కార్మిక సంఘాల రాష్ట్రస్థాయి విలీన సభను జయప్రదం చేయాలని ఆ రెండు సంఘాల రాష్ట్ర అధ్యక్షులు అనూరాధ, గంటా నాగయ్యలు పిలుపునిచ్చారు. మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని భట్టు అంజయ్యభవనంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఏప్రిల్ 1న నిర్వహించే భవన నిర్మాణ కార్మిక సంఘాల రాష్ట్రస్థాయి విలీన సభకు భారీగా కార్మికులు తరలిరావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణ రంగంలో సుమారు 25 లక్షల మందికి పైగా కార్మికులు ఉన్నారని, వారికి సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాధవశెట్టి నాగేశ్వర్‌రావు, జబ్బార్, పర్వతకోటేష్, శివ్వారపు శ్రీధర్, లింగన్న, మురళీ, బాలమల్లు, కృష్ణ పాల్గొన్నారు.

ఘనంగా ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్



హర్యానా, రాజస్థానీ ప్రాంతాల ప్రజల వేషధారణతో వీరారం స్కూల్ విద్యార్థులు

మరిపెడ, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని మరిపెడ మండలం వీరారం హై స్కూల్‌లో అక్కడి టీచర్లు శనివారం ఏక్ భారత్-శ్రేష్ఠ భారత్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. హర్యానా, రాజస్థానీ ప్రజల దుస్తుల అలంకరణ, ఆహారపు అలవాట్లు, భాషా ప్రావీణ్యంపై విద్యార్థులకు అవగాహన కలిపించారు. ఈ కార్యక్రమాన్ని ఇంచార్జి హెచ్‌ఎం రామగిరి మధు, టీచర్లు ఎం.రవి, జానకి, వెంకట్, అనిల్‌కుమార్ పర్యవేక్షించారు.

ఆలయాల్లో పంచాంగ శ్రవణం

తొర్రూరు, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని వివిధ ఆలయాల్లో పంచాంగ శ్రవణం, ఉగాది వేడుకలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు శనివారం తెలిపారు. నేడు ఉగాది పర్వదిన సందర్భంగా ఆదివారం పట్టణంలోని వేంకటేశ్వర స్వామి ఆలయం, మురళీకృష్ణ మందిరం, సారంగేశ్వర స్వామి ఆలయం, వాసవీ మాత ఆలయాల్లో శ్రీ విశ్వావసు నామ ఉగాది సంవత్సర పంచాంగ శ్రవణం, ఉగాది వేడుకలు, కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఆలయ కమిటీ నిర్వాహకులు డాక్టర్ కుందూరు గీతరాజేందర్ రెడ్డి, సత్యనారాయణ, శివశర్మ, జమున రమేష్ ఉన్నారు.

'ఉగాది వేళ నవ సంకల్పానికి నాంది'



నూతన పంచాంగాన్ని ఆవిష్కరిస్తున్న బ్రాహ్మణ సంఘం నాయకులు

తొర్రూరు, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : ఉగాది పర్వదిన సందర్భంగా నవ సంకల్పానికి నాంది పలకాలని బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వింజమూరి సుధాకర్ అన్నారు. శనివారం తొర్రూరులోని పాటిమీదగల ఆంజనేయస్వామి ఆలయంలో బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్, బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర పంచాంగాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వావసు నామ సంవత్సరం ప్రజలకు సుఖసంతోషాలను కలిగిస్తుందని, ఉగాదిలో ముఖ్యమైనది షడ్రుచుల సమ్మేళనం అని, జీవితంలో ఎదురయ్యే సుఖదుఃఖాలను ఒకేలా స్వీకరించాలన్నారు. ఉగాది రోజు పంచాంగ శ్రవణం ఎంతో ముఖ్యమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకులు రమణారావు, గంగు నవీన్‌శర్మ, ఓలేటి లక్ష్మణాచార్యులు, రమేష్ శర్మ, మోహన్ శర్మ, శ్యాం సుందరాచార్యులు, సోమేశ్వర శర్మ, శివ శర్మ, క్రాంతి, శేషు, రాంబాబు ఉన్నారు.

యువత సన్మార్గం వైపు నడవాలి

● టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్

మహబూబాబాద్ రూరల్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండ సన్మార్గం వైపు నడవాలని మహబూబాబాద్ టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్ అన్నారు. జూనియర్ కాలేజీ వాకర్స్ కాఫీక్లబ్ ఆధ్వర్యంలో హైస్కూల్ ప్రాంగణంలో హరిజెంటల్ బార్, పారాలాల్ బార్‌ను సీఐ దేవేందర్ ప్రారంభించి మాట్లాడారు. సమాజంలో యువత అనేక మంది చెడువ్యసనాల వైపుకు లోనవుతున్నారని, వారినిసన్మార్గంలో నడపడానికి స్వచ్ఛంద సంస్థలు, వాకర్స్ అసోసియేషన్‌లు కృషి చేయాలని చెప్పారు. యువతను క్రీడలు, సామాజిక సేవ కార్యక్రమాల వైపు దృష్టి సారించేలా స్వచ్ఛం సంస్థలు, వాకర్స్ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బి.రవీందర్‌గుప్తా, బాలుర హైస్కూల్ హెచ్‌ఎం వాసుదేవ్, మునిసిపల్ అధికారి సత్యనారాయణ, కాఫీక్లబ్ నిర్వాహకులు పర్కాల రవీందర్‌రెడ్డి, వంగ రామన్నగౌడ్, చౌడారపు సుధాకర్, డాక్టర్ వీరన్న, బవిరిశెట్టి నాగేశ్వర్‌రావు, బోనగిరి గంగాధర్, ఎర్రబెల్లి దేవేందర్‌రావు, ఆకుల రాజు, శ్రీకాంత్, ముల్లంగి మోహన్‌రెడ్డి,మాలె కాశీనాథ్, హేమచందర్, చిదిరాల శరత్‌కుమార్, పొల్లూరు రవి, ఆరీఫ్, రమేష్, అన్వేష్‌రెడ్డి, రమేష్, పరికిపండ్ల అశోక్, రఘు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలి

కురవి, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : కురవి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను తక్షణమే ఏర్పాటుచేయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్,ఎల్‌ఎస్‌వో జిల్లా అధ్యక్షుడు గుగులోతు శివవర్మ డిమాండ్ చేశారు. ఈమేరకు కురవి తహసీల్దార్ సునీల్‌రెడ్డికి శనివారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కురవి మండల పరిధిలోని వందలాది మంది విద్యార్థులు ఇంటర్ విద్య కోసం మహబూబాబాద్, ఖమ్మం, వరంగల్, హైదరాబాద్ వంటి సుదూర ప్రాంతాలకు తరలివెళ్తున్నారని అన్నారు. విద్యార్థుల అవసరాల కోసం కురవిలో తక్షణమే జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు వెంకటేష్, రమేష్ ప్రకాష్, విజయ్, గణేష్ పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

కురవి, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : కురవి ఎంపీడీవో కార్యాలయంలో శనివారం లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. కురవి మండలంలోని 55 మంది లబ్ధిదారులకు, సీరోలు మండలంలోని 52 మంది లబ్ధిదారులకు తహసీల్దార్ సునీల్‌రెడ్డి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంబటి వీరభద్రం, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్, సింగిల్‌విండో చైర్మన్ గార్లపాటి వెంకటరెడ్డి, కురవి దేవాలయ చైర్మన్ కోర్ని రవీందర్‌రెడ్డి, ఎస్.రాజేందర్‌కుమార్‌పాల్గొన్నారు.

మహేష్ కుటుంబానికి రూ.4.12 లక్షల పరిహారం

గార్ల, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని సీతంపేటలో 6నెలల క్రితం గుమ్మడి మహేష్ హత్యకు గురైంది విదితమే. ఈ క్రమంలో బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కంపెన్సేషన్ పరిహారం కింద రూ.4.12 లక్షల నగదును మహేష్ సోదరుడు గుమ్మడి రాజు పేరున బ్యాంకులో జమ చేసింది. జాతీయ ఎస్టీ కమీసన్ సభ్యుడు జాటోత్ హుసేన్‌నాయక్ ఆదేశాల మేరకు సర్కార్ జమ చేయడం జరిగింది.

ఎస్పీ, కలెక్టర్‌కు నోటీసులు..

గార్ల మండల పరిధిలోని సీతంపేటలో ఆరునెలల కిందట ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో మహేష్‌ను కొట్టి చంపిన దోషులను కొందని అరెస్టు చేసి, మరి కొందరిని వదిలి వేశారు. దీంతో బాధితులు జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు హుసేన్‌నాయక్‌కు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో బాధిత కుటుంబాన్ని హుసేన్‌నాయక్ కలిసి, న్యాయం చేస్తానని భరోషా కల్పించారు. దీంతో నేషనల్ ట్రైబల్ కమిషన్ నుంచి ఎస్పీ, కలెక్టర్‌కు నోటీసులు చేశారు. కా, ఢిల్లీ కమిషన్ ఎదుట హాజరు కావాలని శుక్రవారం వచ్చిన నోటీసులో పేర్కొన్నారని సీతంపేట మాజీ ఎంపీటీసీ నాగమణి శనివారం వెల్లడించారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ప్రారంభించిన ఎమ్మెల్యే

బయ్యారం, మార్చి29 (ఆంధ్రజ్యోతి) : లోడ్ రిలీఫ్ నిమిత్తం మండల కేంద్రంలోని పలువాడల్లో కొత్తగా అమర్చిన విద్యుత్ ట్రాన్సఫార్మర్లను శనివారం ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు. తహసీల్దార్ కార్యాలయం, గాంధీ సెంటర్, శ్రీనివాస్ నగర్‌తో పాటు జగ్గుతండా, కట్టుగూడెం ప్రాంతాలలో విద్యుత్ అధికారులు 100 కేవీ ట్రాన్సఫార్మర్లు రెండు, 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్లు మూడు అమర్చారు. ఎస్‌ఈ నరేష్, డీఈ విజయ్ కుమార్, ఏడీ రమేష్, ఏఈ సుమన్, సబ్ ఇంజనీర్ సందీప్, ఎల్‌ఐ సలీమ్, విద్యుత్ సిబ్బంది సురేస్, అనిల్, శంకర్, వెంకన్నతోపాటు బయ్యారం పీఏసీఎస్ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, నాయకులు ప్రవీణ్ నాయక్, మునలయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఆంగ్లేయులను ఎదురించిన వీరుడు రాంజీ

కొత్తగూడ, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : ఆదివాసీ గోండుల స్వయం పాలన కోసం బ్రిటీష్‌లను ఎదురించిన వీరుడు రాంజీ గోండు అని తుడుందెబ్బ మండల అధ్యక్షుడు పూనెం సందీప్‌కుమార్ కొనియాడారు. కొత్తగూడలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 9న రాంజీ గోండు వర్ధంతిని ఆదివాసీ గూడెల్లో ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. తుడుందెబ్బ మండల ప్రధాన కార్యదర్శి మల్లెల సారయ్య, మండల కమిటీ సభ్యులు ఈసం వెంకన్న, మంకిడి సతీష్, ఎట్టి మధు పాల్గొన్నారు.

పురుగుల మందుతాగిన యువకుడు మృతి



భిక్షపతి (ఫైల్)

సీరోలు, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : చికిత్స పొందుతూ యువకుడు మృతిచెందిన ఘటన కాంపల్లిలో శనివారం చోటు చేసుకుంది. ఎస్సై నగేష్ తెలిపిన వివరాల ప్రకారం. కాంపల్లికి చెందిన రేపాల భిక్షపతి (23) ఇంట్లో తల్లిదండ్రులు ఘర్షణ చోటు చేసుకుంది. ఈ క్రమంలో భిక్షపతి తండ్రి రాజును నెట్టివేయగా కిందపడిపోయాడు. నేను నా తండ్రిని ఎందుకు నెట్టివేశానని మనస్థాపానికి గురైన భిక్షపతి క్షణికావేశంలో ఈనెల 16న పురుగుల మందుతాగాడు. కుటుంబసభ్యులు భిక్షపతిని వెంటనే మహబూబాబాద్ జిల్లా ఆస్పత్రికి తరలించి చికిత్సనందించగా పరిస్థితి విషమంగా ఉండటంతో అక్కడి నుంచి వరంగల్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్సపొందుతూ శనివారం ఉదయం మృతి చెందినట్లు తెలిపారు. భిక్షపతి తండ్రి రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నగేష్ పేర్కొన్నారు.

మద్యానికి బానిసై ఒకరు ఆత్మహత్య..

పెద్దవంగర, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : మద్యానికి బానిసై ఉరేసుకొని ఒకరు మృతి చెందిన సంఘటన మండలంలోని కొరిపెల్లి గ్రామంలో చోటు చేసుకుంది. శనివారం ఎస్సై క్రాంతికిరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. కొరిపెల్లి గ్రామానికి చెందిన రంగు రమేష్ (35) ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కొంతకాలంగా మద్యానికి బానిసై ఇంటి వద్దే ఉంటున్నాడు. ఉదయం మద్యానికి డబ్బులు కావాలని భార్య సరస్వతిని అడగగా, డబ్బులు లేవని సమాధానం చెప్పి ఇంట్లో పనులు చేసుకుంటోంది. తీవ్రమనస్తాపంతో రమేష్ ఇంటి ముందు ఉన్న రేకుల షెడ్డులో ఇనుపపైపునకు ఉరేసుకున్నాడు. స్థానికులు, చుట్టు పక్కల వారు వెళ్లి చూసేసరికి అప్పటికే మృతి చెంది విగతజీవిగా ఉన్నాడు. మృతుడికి భార్య సరస్వతి, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతుడి భార్య సరస్వతి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి పూర్తిస్థాయిలో విచారణ చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.

కురవి పీహెచ్‌సీ ఆకస్మిక తనిఖీ

కురవి, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : కురవి పీహెచ్‌సీని డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్ అధికారి డాక్టర్ రవీందర్‌నాయక్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని అన్ని గదులను, రికార్డులను, ఓపీ, వార్డు, ఫార్మసీ రూములను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్యసేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విరాజిత, డీపీఎంవో ఎల్లయ్య, సీహెచ్‌వో శ్రీహరి, హెచ్‌ఈవో గౌసీద్దిన్, హెల్త్ అసిస్టెంట్ శ్రీధర్ పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

డోర్నకల్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల సంక్షేమానికి కృషి చేస్తుందని మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్‌నాయక్ అన్నారు. శనివారం డోర్నకల్ మునిసిపల్ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో 24 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా సుధాకర్‌నాయక్ మాట్లాడుతూ.. నిరుపేదల కుటుంబాల్లో ఆడపిల్లల పెళ్లి ఆర్థికభారం కాకూడదనేది కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్దేశమని చెప్పారు. కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు సుమీర్‌చంద్‌జైన్, నాయకులు మాద శ్రీనివాస్, తాల్లూరి హనుమ, బత్తుల శ్రీనివాస్, ఖాదర్‌బాబా, ప్రవీన్ పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం..

బంజార భాష గోర్‌బోలిని 8వ షెడ్యూల్‌లో చేరుస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ డోర్నకల్ గాంధీ సెంటర్‌లో లంబాడ గిరిజనులుసీఎం రేవంత్‌రెడ్డి, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచందర్‌నాయక్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. మానుకోట ఏఎంసీ చైర్మన్ సుధాకర్‌నాయక్, కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు సుమీర్‌చంద్‌జైన్, నాయకులు మాద శ్రీనివాస్, తాల్లూరి హనుమ, బత్తుల శ్రీనివాస్, ఖాదర్‌బాబా, రెడ్డబోయిన శంకర్ పాల్గొన్నారు.

డంపింగ్ యార్డుగా మార్చేందుకు కుట్రలు

మహబూబాబాద్ రూరల్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని 11వ వార్డు పరిధిలో భవానీనగర్ తండవాసులకు కేటాయించిన శ్మశాన వాటికను కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు డంపింగ్‌యార్డుగా మార్చేందుకు కుట్రలు చేస్తున్నారని కాలనీవాసులు బోడ రమణ, బానోత్ కిశోర్, బాలాజీ, భట్టు లాలు ఆరోపించారు. అనంతరం మునిసిపల్ కమిషనర్ నోముల రవీందర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శ్మశాన వాటికలో కొంతమంది వ్యక్తులు చెత్తచెదారాన్ని పోయడం వలన అది డంపింగ్‌యార్డుగా మారే ప్రమాదముందన్నారు.